నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
ఆదిలాబాద్
శుక్రవారం 15 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 15, 2023
ADILABAD
పేజీలు : 8
PAGES



లక్షణచాంద : కనకాపూర్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేస్తున్న ఆటో డ్రైవర్లు

# ఉపాధి కల్పించండి

- ప్రభుత్వానికి ఆటో డ్రైవర్ల వినతి
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వెల్లువెత్తిన నిరసనలు

..8లో

## జన జీవన 'చలి'పొద్దు..

- రోజురోజుకూ పడిపోతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి
- ఇగం వేళ 'నమస్తే' ప్రత్యేక చిత్రమాలిక



..మధ్యపేజీలో

ఆర్టీసీ బస్టాండ్‌లో నిద్రిస్తున్న ప్రయాణికులు

## పంట క్షేత్రాలే.. ప్రయోగశాలలు

2లో..

- రైతులకు మేలు చేసేందుకు వ్యవసాయ శాఖ కసరత్తు
- పెట్టుబడి తగ్గించే విధానాలపై దృష్టి
- అధిక దిగుబడే లక్ష్యంగా సలహాలు, సూచనలు
- ప్రణాళిక సిద్ధం చేసిన అధికారులు

**వ్యవసాయంలో** రైతాంగానికి సాగు ఖర్చులు ఏటేటా పెరుగుతున్నాయి. కూలీల ఖర్చుతో పాటు ఎరువుల వాడకం పెరగడం కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో వీటిని తగ్గించేందుకు వ్యవసాయ శాఖ యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. పెట్టుబడి ఖర్చులు తగ్గించడంతో పాటు అధిక దిగుబడి సాధించడమే లక్ష్యంగా సూచనలు, సలహాలు అందిస్తున్నది. ఇందులో భాగంగా ముందుగా 684 ఎకరాల్లో వెదజల్లే పద్ధతిలో వరి పంట వేయనుండగా, 1874 ఎకరాల్లో పచ్చి రొట్ట ఎరువును వినియోగించడం ద్వారా ప్రయోగాత్మక ఫలితాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నది.

**- కుమ్రం భీం ఆసిఫాబాద్, డిసెంబర్ 14(నమస్తే తెలంగాణ)**



రిమ్స్ డైరెక్టర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వైద్యవిద్యార్థులు

# అట్టుడికిన రిమ్స్

.. మధ్యపేజీలో



బాధితులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న

## దుండగుల దాడిని నిరసిస్తూ మెడికోల ఆందోళన

## విధులు, తరగతులు బహిష్కరించి బైఠాయింపు

- రెండు గంటలపాటు రిమ్స్, కలెక్టరేట్ ఎదుట ధర్నా
- డైరెక్టర్ దిష్టిబొమ్మను దహనం చేసిన వైద్య విద్యార్థులు
- నిందితులను శిక్షించే వరకు ఆందోళన కొనసాగిస్తాం..
- అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతికుమార్, బీజేపీ కార్యకర్త శివపై కేసు
- విచారణకు ఆదేశించిన వైద్యవిద్యా డైరెక్టర్ రమేశ్‌రెడ్డి
- మద్దతు ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న

**ఆదిలాబాద్ రిమ్స్ హాస్టల్‌లో** బుధవారం అర్ధరాత్రి దుండగులు చొరబడి మెడికోలపై దాడికి పాల్పడ్డారు. పలువురు విద్యార్థులకు గాయాలు కాగా.. వారు గురువారం ఉదయం రిమ్స్ ప్రధాన గేటు, కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. రెండు గంటలపాటు నిరసనలతో రిమ్స్ అట్టుడుకగా.. అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతికుమార్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని విధులు, తరగతులు బహిష్కరించారు. నిందితులకు శిక్షపడే వరకు ఊరుకునేది లేదని, డైరెక్టర్‌ను సస్పెండ్ చేయాలని, క్రాంతి కుమార్‌ను విధుల నుంచి తొలగించాని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, బయటి వ్యక్తులు హాస్టల్ క్యాంపస్‌లోకి రాకుండా భద్రత పెంచాలని ధర్నా నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి నచ్చజెప్పినా వినకుండా కలెక్టర్ రావాలని పట్టుబట్టారు. దుండగులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాహుల్‌రాజ్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా.. మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న మెడికోలకు మద్దతు తెలిపారు.

**- ఆదిలాబాద్, డిసెంబర్ 14(నమస్తే తెలంగాణ)**



నిర్మల్ అర్బన్ : గ్యాస్ సిలిండర్ కేవైసీ కోసం బారులు తీరిన మహిళలు

# వదంతులు నమ్మొద్దు..

2లో..

- రూ.500 సిలిండర్‌కు, ఈకేవైసీకి సంబంధం లేదు..
- 'ఉజ్వల' కనెక్షన్లకే ఈ నెల 31 వరకు తుది గడువు
- మిగతా కనెక్షన్‌దారులకు నిరంతర ప్రక్రియ
- ఏజెన్సీల ఎదుట బారులు తీరొద్దంటున్న ఆయిల్ కంపెనీలు

**'రాష్ట్ర ప్రభుత్వం** ఇస్తామన్న రూ.500 సిలిండర్‌కు, ఈ కేవైసీ(ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్)కి సంబంధం లేదు. ఉజ్వల కనెక్షన్లకు మాత్రమే కేంద్ర సర్కారు ఈనెల 31వ తేదీ వరకు తుది గడువు విధించింది. మిగతా కనెక్షన్‌దారులు తమ వీలును బట్టి ఎప్పుడైన చేసుకోవచ్చు. ఎలాంటి తుది గడువు లేదు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇది నిరంతర ప్రక్రియ. ఇప్పటికిప్పుడు ఈ కేవైసీ చేయించుకోకున్నా గ్యాస్ బుకింగ్, సరఫరా యథావిధిగా ఉంటాయి.' అని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తెలుపుతున్నారు. దీనిని సామాన్య ప్రజలు గమనించాలని, ఏజెన్సీ దుకాణాల వద్ద బారులుదీరొద్దని, బయటి ప్రచారాలు, వదంతులు నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తున్నారు కాగా.. గ్యాస్ కస్టమర్ నంబర్, ఆధార్ నంబర్‌తో వినియోగదారుడు గ్యాస్ ఏజెన్సీకి వెళితే సిబ్బంది ఆ వివరాలు నమోదు చేసి, వేలిముద్ర తీసుకొని ఈ కేవైసీని పూర్తి చేస్తున్నారు.

**- నిర్మల్, డిసెంబర్ 14(నమస్తే తెలంగాణ)**